వైద్య శిబిరాన్ని సందర్శించిన మేయర్

విశాలాంధ్ర - మచిలీపట్నం : స్థానిక 32వ డివిజన్ దేశాయిపేటలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మచిలీపట్నం నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ గురువారం వైద్యాధి కారులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఆమె పలురకాల వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 32 వ సచివాలయాన్ని నగర మేయర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి , పలువురు కార్పొరేటర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర కృష్ణా జిల్లా

బందర్‌లో అనసూయ హల్‌చల్

విశాలాంధ్ర - మచిలీపట్నం : స్థానిక చేమ్మనగిరి పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన యువత ఫీమేల్ వరల్డ్ షో రూమ్‌ని సినీ నటి అనసూయ భరద్వాజ్ గురువారం ప్రారంభించారు. సినీనటి అనసూయ భరద్వాజ్ షోరూం వద్దకు చేరుకోగానే మచిలీపట్నంలోని యువత ఆ ప్రాంతానికి చేరుకుని అనసూయకు అభివాదం చేశారు. షోరూం వారి ఏర్పాటు చేసిన దయాస్ పై ఆమె ఎక్కి పలు పాటలకు డాన్స్ చేసి షోరూం వద్దకు వచ్చిన యువకులను, సినీ ప్రేమికులను ఆమె డాన్స్ తో ఉర్రూతలూగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత కోసం ఈ షోరూం ప్రారంభించడం జరిగిందని, అలాగే మచిలీపట్నం రావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, గతంలో వీరు మరో రెండు చోట్ల షో రూమ్లు ఓపెన్ చేసి యువతకు బాగా దగ్గరయ్యారని, అలాగే బందర్ లో కూడా యువత ఈ షాప్ ను ఆదరించాలని ఆమె కోరారు.

ప్రజలకు ఆరోగ్య భరోసా ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - గన్నవరం : ప్రజలకు ఆరోగ్యా భరోసాను కల్పించటమే ప్రభుత్వ లక్ష్యమని ఏ యం సిమాజీ చెర్మాన్ కొమ్మ కోట్లు అన్నారు.గురువారం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో. సచివాలయంలో జగన్న సురక్ష కార్యక్రమాన్ని ఏ యం సి మాజీ చెర్మాన్ కొమ్మ కోట్లు ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ. పేద మధ్యతరగతి ప్రజలకు ఇంటి దగ్గరే ఆరోగ్య సేవలు అందిస్తున్న సి యం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దూరు రత్నం జడ్పిటిసి సభ్యులు కాకర్లమూడి సువర్ణరాజు, ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి ,ఎంపీటీసీలు దూరు రత్నం,పైల లక్ష్మివైస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్ వి ఆర్ గన్నవరంమార్కెట్ యర్డ్ చైర్మన్ రామి శెట్టి అంజిని కుమారి పంచాయతీ ఈఓరాజేంద్ర ప్రసాద్ మరియు డాక్టర్స్ వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు

గురజాడ వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర -పమిడిముక్కల: అక్టోబరు 26: మచిలీపట్నం -విజయవాడ జాతీయ రహదారిపై గురజాడ వద్ద మచిలీపట్నం వైపు వెళ్ళుతున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి కారు ఢీ కొనడం తో ద్విచక్ర వాహన చోద కుడు సంఘటాన స్థలంలో మృతి చెందినట్లు ఎస్ఐ కిషోర్ కుమార్ తెలిపారు.గురువారం సదరు రహదారిపై ద్విచక్ర వాహన పై విజయవాడ నుంచి మచిలీపట్నం వైపు వెళ్ళు తున్న మండపాక వెంకట్రామయ్య (67) ని అదే వైపు వస్తున్న కారు గురజాడ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడం తో వెంకట్రామయ్య సంఘటనా స్థలంలో మృతి చెందాడని మృతునిది కంకిపాడుని కారుని స్వాదీనం చేసుకున్నామని మృతి దేహాన్ని శవ పరీక్షకి పంపినట్లు ఎస్ఐ కిషోర్ కుమార్ తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

విద్యార్థులు సమాజంపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర -పమిడిముక్కల: : విద్యార్థులు నేటి సమాజం పై అవగాహన తో మెలగాలని పమిడిముక్కల ఎస్ఐ కిషోర్ కుమార్ అన్నారు.గురువారం పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అమర వీరుల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు డిబేట్ నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఎస్ఐ కిషోర్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర పెదపారుపూడి : మండల పరిధిలోని రైతులు వరి పంట పొట్ట దశలో ఉన్నందున ఈ ఏడాది వంతుల వారీగా వస్తున్న సాగునీటిని వృధా చేయకుండా తమ పొలాలకు యంత్రాల ద్వారానైనా సరే నీటిని అవసర మైనంత మేరకు పెట్టుకోవాలని ఇరిగేషన్ ఏఈ పవన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో రైతులకు తెలియ జేశారు. ఏఈ మాట్లాడుతూ సాగునీరు ప్రవహించే కాలు వలో గుర్రపు డెక్క గాని, పిచ్చి మొక్కలు గాని ఇంకేమైనా అడ్డంకులు ఉన్న యెడల తమ దృష్టికి తెచ్చిన వెంటనే స్పందించి డిఈ ఆధ్వర్యంలో పరిష్కరించి వరి పంటకు నష్టం లేకుండా చూస్తామని ఆయన రైతులకు సూచించారు.

రాష్ట్ర అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - గుడివాడ : ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ కృష్ణాజిల్లా కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక ఎస్‌పిఎస్ మున్సిపల్ హైస్కూల్‌లో నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గన్ని యూనియన్ గౌరవ అధ్యక్షులు దేవిరేడ్డి అనందరెడ్డి, సిహెచ్ సుధాకర్‌ల అధ్యక్షతన నూతన కార్యవర్గ ఎంపిక నిర్వహించారు దేవిరెడ్డి ఆనందరెడ్డి గౌరవ అధ్యక్షులుగాను, తోట అజయ్‌కుమార్ అధ్యక్షులుగాను, చెక్కిరాల చంద్రశేఖర్ కార్యదర్శిగా, మడక ప్రసాద్ కోశాధి కారిగా, పిరాటి రవీంద్రబాబు కార్యనిర్వహణ కార్యదర్శిగా, అప్పికట్ల జవహర్‌బాబు ఉపాధ్యక్షులు గాను, మేదా వెంకటే శ్వరరావు సంయుక్త కార్యదర్శి, బోయిన గంగా మహిళా కార్యదర్శి. కోలా అనురాధ సంయుక్త కార్యదర్శిగాను ఏకగ్రీవంగా ఈ కమిటీని ఎన్నుకొనుట జరినట్లు తెలిపారు.

కౌలు రైతులందరికీ రుణాలు మంజూరు చేయాలి

మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి

విశాలాంధ్ర - మచిలీపట్నం : కృష్ణాజిల్లాలో అర్హులైన కౌలు రైతులందరికీ రుణాలు మంజూరు చేయాలని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి బ్యాంకర్లకు సూచించారు. కృష్ణాజిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమీక్ష సమావేశం కమిటీ చైర్మన్ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. కమిటీ సభ్య కార్యదర్శి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, సభ్యులు జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పథకాలు లబ్ధిదారులకు చేరేలా వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా తీసుకుంటున్న చర్యలపై ఎంపీ సమగ్రంగా సమీక్షించారు. గత సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాంశాలు, వాటి అమలుకు వివిధ శాఖలు తీసుకున్న చర్యలపై చర్యా నివేదిక జడ్పీ సీఈవో జ్యోతి బసు సభకు సమర్పించారు. స్వాతంత్ర సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య మచిలీపట్నంలో జన్మించడం మన అదృష్టం అన్నారు ఆంధ్రాబ్యాంక్ స్థాపించి లక్షలాది మందికి ఉపాధి కల్పించారని, అంతటి మహానుభావుని స్మారక భవనం ఏర్పాటుకు అవసరమైన స్థలం ఇంతవరకు కేటాయించక పోవడం పట్ల ఎంపీ అసహనం వ్యక్తం చేస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చంద్రయ్యను ఆదేశించారు.కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు జారీ, అర్హులైన కౌలు రైతులకు రుణాల మంజూరు వంటి అంశాలపై వ్యవసాయ శాఖ తీసుకున్న చర్యలపై ఎంపీ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులకు పంట రుణాలు, రైతు సంక్షేమ పథకాలు అందించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం (పీఎంఈజిపి) క్రింద జిల్లా పరిశ్రమల శాఖకు అందిన దరఖాస్తులు, మంజూరు చేసిన యూనిట్లు, రుణాల మంజూరుకు పంపిన వివరాలు బ్యాంకుల ద్వారా ఎంతమందికి రుణాలు మంజూరు చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని బ్యాంకులు సెక్యూరిటీ డిపాజిట్లు లేదా షూరిటీలు అడుగుతున్నాయని అధికారులు తెలుపగా, నిరుద్యోగ యువతకు ఉపాధి లక్ష్యంగా ఈ పథకం అమలు చేస్తున్నదని, బ్యాంకులు రుణాలు మంజూరు చేసి వారి ఉపాధికి సహకరించాలన్నారు. రాబోయే వేసవికాలం తీర ప్రాంతం గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు జల జీవన్ మిషన్ క్రింద తాగునీటి పనులు వేగవంతం చేయాలన్నారు. సురక్షిత మంచినీరు అందించేందుకు తాగునీటి పథకాల అభివృద్ధి, ఫిల్టర్ బెడ్స్ ఏర్పాటు పనులు రు.4.15 కోట్లు సిఎస్ఆర్ నిధులతో చేపట్టుటకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అధికారులు/జిల్లా కలెక్టర్ ఒప్పంద పత్రాలు పరస్పరం అందజేశారు. కృష్ణాజిల్లా ముఖ్య పట్టణం మచిలీపట్నంలో సరైన మీటింగ్ హాలు లేనందున, సౌకర్యవంతమైన మీటింగ్ హాల్ ఏర్పాటుకు తమ సి ఎస్ ఆర్ నిధులు కేటాయించి సహకరించాలని ఎంపీ బ్యాంకర్లను కోరారు.మచిలీపట్నం పోర్టు త్వరలో పూర్తికానున్నందున, పీఎం గతి శక్తి క్రింద మచిలీపట్నం- రేపల్లె రైల్వే కనెక్టివిటీ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తరకటూరు ఎస్ ఎస్ ట్యాంక్ నుంచి అదనంగా 4 ఎం ఎల్ డి నీటి అవసరం దృష్టిలో ఉంచుకొని గూడూరు తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - గన్నవరం : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గన్నవరం మండలం ఆజ్జం పూడి గ్రామంలో గ్రామ సర్పంచ్ కంచర్ల చిన్నా అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయములో గ్రామ సచివాలయ వర్డ్ వాలంటీర్స్ ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన విద్యార్థుల జీవితాన్ని నిలువెల్లా నాశనం చేస్తోంది అని, సరదాగా అలవాటు చేసుకొని చివరకు మత్తు పదార్థాలు లేకుండా ఉండలేని పరిస్థితికి వస్తున్నారు అని, మత్తు మైకంలో చదువుకు దూరమవుతూ విలువైన శక్తిని నిర్వీర్యం చేసుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్య వ్యాసపరులను గుర్తించి వారిని సంబంధిత పునరావాస కేంద్రాలను సంప్రదించి చికిత్స ద్వారా సాధారణస్థితికి తీసుకురావాలని, ప్రతి గ్రామ వర్డ్ వాలంటీర్, మహిళా పోలీస్ లు ప్రతి కుటుంబ సభ్యులను యువతను మీరు గమనించాలని, మాదక ద్రవ్యాల కు బానిసలైన వారిని ముందుగా గుర్తించి, సరి అయిన అవగాహనా, కౌన్సిలింగ్ మరియు డి అడిక్షన్ సెంటర్లకు పంపించాలని తెలిపారు. గ్రామ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పి రవికుమార్, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ బి రమేష్ పాల్గొన్నారు.

29న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2023

విశాలాంధ్ర - విజయవాడ (లబ్బీపేట) : ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబఅవార్డులను ప్రదానం చేయడం ద్వారా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్స హిస్తుంది. ప్రతి ఏటా వైభవంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈసంవత్సరం మరింత ఘనంగా నిర్వహించి నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2023 వెండితెర,బుల్లితెర తారల తళు కులుతోఅత్యంత వైభవంగా సాగిన కుటుంబంఅవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 29సాయంత్రం 6గంటలకు ప్రారంభం కానుందన్నారు. అంగరంగ వైభవంగా సాగిన కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్రవి- శ్యామల వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈకార్యక్రమంలో పుట్టింటివెలుగు, ఆత్మీయపురస్కారం, జీతెలుగుచిచ్చరపిడుగు, రొమాంటిక్కపుల్, బెస్టెమిస్ట్రీ, ఉత్తమకోడుకు, జీనారీశక్తి, జీతెలుగువెలుగు, ఉత్తమ టైటిల్సాంగ్తదితర విభాగాల్లో అవా ర్డులను ప్రదానం చేయనున్నారు. అవార్డు విజేతలు, విజేతలకు అవార్డులు అందజేయడానికి విచ్చేసిన ప్రముఖు లతో కార్యక్రమం వైభవంగా జరిగింది.ప్రఖ్యాత తారల యొక్క మంత్రముగ్దులయ్యే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులనుకచ్చితంగా అలరిస్తాయి. ఈ కార్యక్రమంలో జీ తెలుగు కుటుంబ సభ్యులతో పాటు నేచురల్స్టార్ నాని,రామ్ గోపాల్ వర్మ, సంయుక్తా మీనన్,రేణు దేశాయ్,అనిల్ రావిపూడి,తరుణ్ భాస్కర్,అనంత్ శ్రీరామ్,సుమ-రాజీవ్ కనకాల,రఘు బాబు,పాయల్ రాజ్పుత్,కావ్య కల్యాణ్ రామ్,అనసూయ తది తరులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఘనంగా జరిగిన వేడుకల్లో,టెలివిజన్సూపర్స్టార్ నిరుపమ్ పరిటాల అదిరిపోయే గిఫ్ట్ అందుకున్నారు. ఇక,హృదయాలను హత్తుకునేఈప్రదర్శనలతో ఈ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగినట్లు వివారించారు.

జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో ఓపెన్ హౌస్

విశాలాంధ్ర, మచిలీపట్నం : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయ పోలీస్ మైదానంలో గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా ఎస్పీ పి.జాషువా హాజరు అయి విద్యార్థులతో కలిసి రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి విద్యార్థులతో కలిసి ఎస్పీ శాంతి కపోతాలు ఎగరవేశారు. ఓపెన్ హౌస్ కార్య క్రమానికి మచిలీపట్నం పట్టణ పరిధిలోని వివిధ పాఠశాలల కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రదర్శనకు ఉంచిన ఆయుధాలను తిలకించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు పోలీసులు శాంతిభద్రతలు కాపాడటానికి, సంఘవిద్రోహ శక్తులను నిరోధించడానికి వినియోగించే అత్యాధునిక ఆయుధాలు, మెషిన్ గన్లు, రివాల్వర్లు పిస్టల్ లు, గ్రేనేడ్లు, టియర్ గ్యాస్ షెల్, వైర్ లెస్ సెట్, డిహెచ్ఎండి, హెచ్ హెచ్ఎండి, బాంబు డిస్పోజల్ సిబ్బంది వినియోగించే పరికరాలు, బాడీ వార్న్ కెమెరాలు, నేరం జరిగినప్పుడు క్లూస్ టీం ఏ విధంగా ఆధారాలు సేకరించేది, వారి దర్యాప్తులో ఉపయోగించే పరికరాలు, వైట్ కలర్, లోన్ యాప్, ఓటిపి వంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐటి వింగ్ సిబ్బంది ప్రదర్శించిన పోస్టర్లు,డాగ్ స్క్వాడ్ వారు వినియోగించే పరికరాలు, పోలీసు జాగిలాలు, ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రించడానికి వినియోగించే స్టాపర్స్, బ్రీత్ ఎనలైజర్స్, సమాచారం కోసం ఉపయోగించే మ్యాను ప్యాక్, మహిళా కానిస్టేబుల్స్ విధినిర్వహణలో ఉపయోగించే దిశ మొబైల్ రెస్ట్ వాహనము, మొదలగు వాటి పని తీరు గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణ, ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ శాఖ యొక్క విధి నిర్వహణ, వారు విధుల్లో ఉపయోగించే ఆయుధాలు, ఇతర పరికరాలు గూర్చి ప్రజలకు తెలుసు కోవాలని ఉచ్చుకత ఉంటుందని, అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అన్ని రకాల ఆయుధాలు వాటి యొక్క పనితీరును ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా ప్రదర్శించడం జరుగుతుందని వీటిని విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంగా వినియోగించు కుంటున్నారని తెలిపారు. పోలీ సులు వారి యొక్క విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల వాహనాలు, అన్నింటిని పరిశీలించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాలైన మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి లలో గల 185 కేంద్రాలలోతొలి విడత ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం" నాడు-నేడు" నిధులతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దడానికి కృషి సలుపు తోంది. దీనిలో భాగంగా మొవ్వ మండలంలో ఐదు కేంద్రాలను తొలి విడతగా అధునాతనంగా తీర్చిదిద్దడానికి నిధులు మంజూరు చేసింది. వాటిలో నిడుమోలు, కోసూరు, చిన ముత్తేవి, పెదముత్తేవి, కాజలలోరూ.13.50 లక్షలతో ఒక్కొక భవనాన్ని నూతనంగా నిర్మిస్తున్నారు. అలాగే చల్లపల్లి మండలంలో నాలుగు కేంద్రాలలో నూతన భవనాలు నిర్మిస్తున్నారు. వాటిల్లో ఆముదాల లంకలో రెండు, యార్లగడ్డ, చల్లపల్లిలలో ఒక్కొక్కటి చొప్పున నూతన భవనాలను ఆధునికరణతో నిర్మిస్తున్నారు. ఘంటసాల మండలంలో 'నాడు.. నేడు'నిధులతోనే మూడు అంగన్వాడి కేంద్రాలకు మరమ్మతులు చేపట్టారు. మండలంలోని చిలకలపూడి, ఘంటసాల, శ్రీకాకుళంలో గల అవసర మైన అంగన్వాడి కేంద్రంలో రూ.2.50 లక్షలతో మరమ్మతులు చేపట్టారు. ప్రీ స్కూల్ పిల్లలకు ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్పడానికి పునాదులు వేసే అంగన్వాడీ కేంద్రాలనుసైతం ప్రభుత్వం అధునాతనంగా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టడంతో భవన నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఇటీవల నిధుల కొరతతో కొంత జాప్యం జరిగినా బకాయిలు చెల్లించడంతో తిరిగి నిర్మాణ పనులు రూపొందుతున్నాయి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సమగ్ర శిక్ష అభియాన్, మండల విద్యా శాఖల సమన్వయంతో ఎస్. ఎస్. ఏ. అసిస్టెంట్ ఇంజనీర్ పర్య వేక్షణలో ఈ పనులు చురుకుగా జరుగుతున్నాయి. అంగన్వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్ గా మార్పు చేసేందుకు చర్యలు చేపట్టిన ఈ నేపధ్యంలో ఆ కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టింది.

కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో నిర్మాణం

సీడీపీఓ భానుమతి, మొవ్వ

ప్రాజెక్టు పరిధిలోని పరిధిలోని తొమ్మిది కేంద్రాలకు నూతన భవనాలు, మూడు కేంద్రాలకు మరమ్మతులు కొన సాగుతున్నాయి. ప్రీ స్కూల్ విద్యార్థుల కోసం అధునాతనంగా నిర్మించే ఈ కేంద్రాలు కార్పొరేట్ స్థాయిలో ఉంటాయి. వీటిల్లో విద్యార్థులకు విద్యాబోధనతోపాటు ఆటపాటలను సైతం కార్యకర్తలు నేర్పుతారు. మండల విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు పర్యవేక్షణలో ఈ భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఏడాది డిసెంబర్ నెలాఖరునాటికి పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి.

దాడి బాధితులను పరామర్శించిన మాజీ ఉపసభాపతి

విశాలాంధ్ర - అవనిగడ్డ : మోపిదేవి మండల పరిధిలోని కె.కొత్తపాలెం బాధితులను గురువారం అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ బాధిత మహిళల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, బాధితులకు వైద్య అవసరాల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసి మాట్లాడారు. మోపిదేవి మండలం కె కొత్తపాలెం గ్రామంలో ఎస్.టి మహిళపై అగ్రవర్ణాలు చేసిన దాడిలో పోలీసులు స్పందించే తీరు ఇదేనా అని మండలి ప్రశ్నించారు. బాధితులు ఆసుపత్రిలో నరకాన్ని చూస్తుంటే నిందితుడు మాత్రం ఇలా అరెస్టు అయ్యి అలా బయటకు రావడంపై మండలి విశ్వమయం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులకు పాల్పడు తూ దాడి చేసిన వారికి బాసటగా నిలుస్తూ సామాజిక న్యాయ బస్సు యాత్ర చేసే అర్హత మీకు ఎక్కడిది అని ప్రభుత్వాన్ని మండలి ప్రశ్నించారు. నిత్యం ఎస్.సి, ఎస్.టిల మీద దాడులు జరుగుతున్న వైసిపి ఎస్.సి., ఎస్.టి ల రక్షణ ప్రభుత్వం కాదు భక్షక ప్రభుత్వం అని ఎస్.సి., ఎస్.టి లకు అధికార ప్రభుత్వం చేసే న్యాయం ఇదేనా అన్నారు. వైసిపికి ఖచ్చితంగా బుద్ధి చెబుతారని ఎస్.సి., ఎస్.టి ఆత్యాచార నిరోదక చట్టం క్రింద కేసులు పెట్టాలని వైసిపి గ్రామ పార్టీ చేతులలో గిరిజన మైనర్ బాలిక దాడికి గురైతే ఎం.ఎల్.ఎ స్పందించే తీరు ఇదేనా అన్నారు. ఎస్.టి వర్గానికి చెందిన మైనర్ బాలికతో పాటు కొమ్ము రమణ, కోనేటి పద్మ లను మండలి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, యాసం చిట్టిబాబు, మాలమహానాడు జిల్లా నేత దోవా గోవర్ధన్, జిల్లా ఎస్.సి సెల్ పార్టీ నాయకులు ఎం.ఆదినారాయణ, యానది సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నోటీసు ప్రకటన

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి యొక్క కోర్టులో

ఓ.యస్, నెం. 402 /2021

బిట్వీన్ :

చెన్ను వీరనాగేశ్వరరావు - వాది

మరియు

చెన్ను ప్రమీలా రాణి వగైరాలు - ప్రతివాదులు

ప్రతివాది నెం.2 :

గొరిపర్తి శ్రావణి, భర్త బాలాజీ, హిందువు, వయస్సు 28 సం॥రాలు, గృహిణి, నివాసం: శక్తి అపార్టుమెంటు, పాత డియస్‌పి ఆఫీసు దగ్గర, పాటిమీద, గుడివాడ, కృష్ణాజిల్లా.

ప్రతివాది నెం.3 :

సి.హెచ్ సుధ, భర్త ఆనంద్, హిందువు, వయస్సు 24 సం॥రాలు, గృహిణి, నివాసం: శక్తి అపార్టుమెంటు, పాత డియస్‌పి ఆఫీసు దగ్గర, పాటిమీద, గుడివాడ,కృష్ణాజిల్లా.

పై నెంబరు గల దావాలో 2,3 ప్రతి వాదులు అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినను మీరు సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేసియున్నారు. కావున పై నెంబర్ దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం ది. 07 .11 .2023వ తేదీకి వాయిదా వేసిన్నారు. కాబట్టి వాయిదా రోజు ఉదయం 10.30గం॥లకు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై అక్షేపణలు తెలుపుకొనవలేను లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 07-11-2023

రావూరి రవి కుమార్, న్యాయవాది, గుడివాడ. సెల్ :9985117543.

గుడివాడ 26-10-23

నోటీసు ప్రకటన

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి యొక్క కోర్టులో

ఐఏ నెం. 744/2021 ఇన్ ఓ.ఎస్ నెం.402/2021

బిట్వీన్ :

చెన్ను వీరనాగేశ్వరరావు - పిటీషనర్/వాది

మరియు

చెన్ను ప్రమీలా రాణి వగైరాలు - రెస్పాండెంట్స్/ప్రతివాదులు

రెస్పాండెంటు నెం.2 :

గొరిపర్తి శ్రావణి, భర్త బాలాజీ, హిందువు, వయస్సు 28 సం॥రాలు, గృహిణి, నివాసం: శక్తి అపార్టుమెంటు, పాత డియస్‌పి ఆఫీసు దగ్గర, పాటిమీద, గుడివాడ, కృష్ణాజిల్లా.

రెస్పాండెంటు నెం.3 :

సి.హెచ్ సుధ, భర్త ఆనంద్, హిందువు, వయస్సు 24 సం॥రాలు, గృహిణి, నివాసం: శక్తి అపార్టుమెంటు, పాత డియస్‌పి ఆఫీసు దగ్గర, పాటిమీద, గుడివాడ,కృష్ణాజిల్లా.

పై నెంబరు గల దావాలోని పిటీషను (ఐఏ)లో 2,3 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేసియున్నారు. కావున పై నెంబర్ దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం ది. 07-11-2023వ తేదీకి వాయిదా వేసిన్నారు. కాబట్టి వాయిదా రోజు ఉదయం 10.30గం॥లకు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 07-11-2023

రావూరి రవి కుమార్, న్యాయవాది, గుడివాడ. సెల్ :9985117543.

గుడివాడ 26-10-23

ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీయట్‌లలో ప్రవేశ పరీక్షలకు ఆహ్వానం

విశాలాంధ్ర - గుడివాడ : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం, గుంటూరులో పదవ తరగతి, ఇంటర్మీ డియట్‌లలో ప్రవేశ పరీక్షల పోస్టరును స్థానిక వికాస్ రెయిన్బో హైస్కూల్‌లో స్పెషల్ డ్రైవ్ గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త పి. శ్రీనివాస్, కృష్ణజిల్లా పరీక్షల విభాగం సహాయ సంచాలకులు యమ్. దేవిడ్‌రాజు, యన్.టి.ఆర్ జిల్లా సమన్వయకర్త యన్. బాబురావు, స్థానిక మండల విద్యాశాఖధికారులు, ఏ.ఐ. సమన్వయకర్తలు, సచివాలయం ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడి మధ్యలో మనివేసిన వారు. వివిధ వృత్తులలో ఉన్నవారు, గృహిణులు ఈ ఓపెన్ స్కూల్ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కృష్ణ జిల్లా పరీక్షల విభాగం సహాయ సంచాలకులు యమ్. డేవిడ్ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ పుట్టి రామచంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను గౌరవించడం మన ధర్మం

న్యాయవాది ఎస్.సతీష్

విశాలాంధ్ర - బంటుమిల్లి : పారిశుధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని బంటుమిల్లి గ్రామ ప్రముఖ న్యాయవాది స్నునం సతీష్ అన్నారు .బంటుమిల్లి గ్రామపంచాయితీ పరిధిలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న 25 మంది పారిశుధ్య సిబ్బందికి ఒక్కొక్కరికి ఏకరూపు దుస్తులు రెండు జతలు, ఒంటి సబ్బులు నాలుగు ,చెప్పుల జత ఒకటి, కొబ్బరి నూనె డబ్బా ఒకటి చొప్పున గ్రామ పంచాయితీ వారు పంచాయతీ వార్డు మెంబర్ చింత వెంకట రమణ ,ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా పాల్గోన్న ప్రముఖ న్యాయవాది స్నునం సతీష్ చేతుల మీదుగా అందజేశారు. సతీష్ మాట్లడుతూ ప్రతిరోజు ఉదయం ప్రజలకు ఎటువంటి అంటురోగాలు సోకకుండా ,దుర్వాసనలు వెదజల్లకుండా ప్రజలు రోడ్డు మీదకు వచ్చే సమయానికి రోడ్లను శుభ్రం చేసి ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని కల్పిస్తున్న పారిశుధ్య కార్మికులు భగవంతునితో సమానమన్నారు .కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో ప్రజలెవ్వరూ రోడ్డుమీదకు రాకపోయినా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుధ్య కార్మికులు మాత్రం రోడ్లను శుభ్రంచేసి బ్లీచింగ్ ,సున్నం వంటి వాటిని చల్లి కరోనా మహమ్మరి సోకకుండ ప్రజలకు ప్రాణభిక్ష పెట్టిన ప్రాణదాతలు పారిశుధ్య కార్మికులని అన్నారు .వారిని చిన్నచూపు చూడకుండా ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - గంపలగూడెం : గంపలగూడెం మండలం తునికిపాడు గ్రామంలో 5లక్షలతో ఏర్పాటు చేసిన 'జగనన్న మినరల్ వాటర్ ప్లాంట్ ను తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ. రక్షణనిధి గురువారం ప్రారం భించారు. అనంతరం జగనన్న ఆరోక్ష ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఆయన ప్రారంబి .ంచారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం, ఊటుకూరు ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొని ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చేరుకు. నరసారెడ్డి, ఎంపీపీ గోగులముడి .శ్రీలక్ష్మి, జడ్పిటిసి కోట. శామ్యూల్, మండల పార్టీ అధ్యక్షులు చావా. వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

దసరా ఉత్సవాలు విజయవంతం - అభినందనలు తెలిపిన సీపీ కాంతి రాణా

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): దసరా ఉత్సవాలు విజయవంతం చేసిన అందరికీ ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా అభినందనలు తెలియజేశారు. గురువారం పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో దసరా బందోబస్తుకు వచ్చిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 15వతేదీ నుంచి 23వతేదీ వరకు జరిగిన దసరా ఉత్సవాలు విజయవంతం చేసిన భక్తులకు, భవానీలకు, మీడియా, దేవాదాయ, రెవిన్యూ, వీఎంసీ, విద్యుత్, స్వచ్ఛంద సంస్థలు, అన్ని విభాగాల వారికి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం బందోస్తుకు వచ్చిన అధికారులకు అమ్మవారి శేష వస్త్రం, చిత్రపటం, లడ్డూప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ విశాల్‌గున్ని, డీసీపీ అజిత వేజెండ్ల, సీఎస్‌డబ్ల్యూ డీసీపీ ఏబీటీఎస్ ఉదయరాణి, అడ్మిన్ డీసీపీ ఎం.సత్తిబాబు, క్రైమ్ ఏడీసీపీ పి.వెంకటరత్నం, ఎస్‌బీ.ఏడీసీపీ సిహెచ్.లక్ష్మీపతి, జిల్లాల నుంచి వచ్చిన పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనల కలయికతో అధికారం ఖాయం

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ పట్టణం కాకాని నగర్ నందు గురువారం నాడు ఉదయం టటిడి-జనసేన సమన్వయ కమిటీలో సభ్యులుగా ఉన్న మాజీ శాసన సభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించిన జనసేన నేతలు. అనంతరం జనసేన నేతలతో సమావేశమైన మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టు, ముసాయిదా ఓటర్ లిస్టు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై చర్చించడం జరిగినది.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు

విశాలాంధ్ర- కంచికచర్ల: మండల పరిధిలోని పరిటాల శివారులో అమృత సాయి కాలేజీ విద్యార్థులు పరిటాల నుండి బైకుపై కంచికచర్ల వస్తు పెట్రోల్ బంకు వద్ద కంచికచర్ల నుండి విజయవాడ వెళ్తున్న ఆటోను ఎదురుగా ఢీకొనడంతో విద్యార్థులకు గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఇంద్రకీలాద్రిపై కొనసాగుతున్న భవానీ దీక్షా విరమణలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ ఇంద్రకీలాద్రి పై భవానీ దీక్షా విరమణలు వైభవంగా కొనసాగుతున్నాయి. కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. భారీగా దీక్షా పరులు తరలివస్తుండటంతో అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి లోపాలు లేకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. తెల్లవారుజాము నుండే కాలినడకగా వచ్చిన భవానీలు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. కృష్ణానది ఘాట్లలో పుణ్యస్నానాలు ఆచరించి వినాయక గుడి నుంచి ఏర్పాట్లు చేసి క్యూలైన్లలో జై భవానీ జైజై భవానీ అంటూ ఇంద్రకీలాద్రి పై చేరుకుంటున్నారు. భవానీలతో కొండ చూట్టు గిరిప్రదక్షిణలతో కిటకిటలాడుతోంది. చివరి రోజు కావడంతో భవానీలు వేల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. నేటితో భవానీల రాక తగ్గుముఖంపడుతోంది.

రేపు చంద్ర గ్రహణం

తిరుపతమ్మ ఆలయం కవాట బంధనం



విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం చంద్రగ్రహం వలన శనివారం సాయంత్రం 5 గంటలకు కవాట బంధనం. తిరిగి ఆదివారం తెల్లవారు జామున5 గంటలకు శుద్ధి కార్యక్రమం ఉదయం 6 గంటలకు సంప్రోక్షణ అనంతరం ఉదయం 9 గంటలకు ఆలయంలో ప్రత్యేక పూజలు తదుపరి భక్తులు అమ్మ వారి దర్శనం.చేసుకోవచ్చని ఆలయ ఈ ఓ రమేష్ నాయుడు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ సూర్యారావుపేట, సీతారామపురం సబ్ స్టేషన్ 11కేవీ మారుతీ నగర్ ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్ బీ.ఏ.సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మారుతీ నగర్ కలువగట్టు, చట్టుగుంట కాలువగట్టు, సిమెంట్ రోడ్, బీఎస్ఎన్ఎల్ భవన్, కాకర్ల వారి వీధి, వీరయ్యవీధి, మాగంటి వారి వీధి, మసీదు వీధి, గద్దే పూర్ణచంద్రరావు వీధి, ప్రకాశరావు వీధి, అనుమోలు శేషగిరిరావు వీధి, గోగినేని వారి వీధి, మిల్క్ బూత్ వీధి, పటేల్ రోడ్, తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

అర్ధరాత్రి రైతన్నకు కరెంటు కష్టాలు

- 9గంటల పగటిపూట విద్యుత్ హామీ ఏమైనట్టు ?
- రైతన్న కన్నీరు ప్రభుత్వ పాలకులకు పట్టదా?



అర్ధరాత్రి సమయంలో పత్తి పంటకు నీరు పెడుతున్న దృశ్యం

విశలాంధ్ర - ఏ కొండూరు : ఆరుగాలం కష్టించి పంట పండించి దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అన్నీ కష్టాలే. పంట పండించటం దగ్గర నుంచి పంటకు గిట్టుబాటు ధర దక్కించుకునే వారికి రైతన్న పోరాటం వర్ణించలేనిది. ప్రస్తుత విషయానికి వస్తే సరైన వర్షాభావ పరిస్థితులు లేక, వేసిన పంట చేతికి వస్తుందా? అనే పరిస్థితి దాపరించింది. ప్రస్తుతం రైతాంగం దాదాపుగా వ్యవసాయ విద్యుత్ మోటార్లపై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వాలు పార్టీ గెలుపుల కోసం రైతాంగం మొత్తానికి పగటి పూట విద్యుత్ హామీని ఇస్తున్నారు తప్ప ఆచరణలో పెట్టటం లేదు. ఇదే విషయం రైతులు తరుచుగా చెపుతున్నారు. పగటి పూట 9గంటల ఉచిత విద్యుత్ కాదు కదా కనీసం రోజుకు 5గంటలు కూడా రైతాంగానికి విద్యుత్ ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని రైత బాహాటంగా విమర్శిస్తున్నాడు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో రైతాంగానికి మోటారు విద్యుత్తును ఇస్తుంటే ఆ సమయంలో పొలాలకు వెళ్లి పంటకు నీరు కట్టడానికి నానా అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన చెందు తున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి పగటిపూట విద్యుత్ సరఫరాను ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తే వారు సరియైన సమా ధానం కూడా చెప్పకపోగా వారి ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఇటువంటి గట్టు పరిస్థితుల్లో బాధ్యత వహించాల్సిన ప్రభుత్వ పాలకులు పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు అనే ఆరోపణలు రైతాంగం నుంచి నిష్పక్షపాతంగా వినిపిస్తున్నాయి. ఒక పక్క వర్షాలు లేవు ఎన్ఎస్పీ కెనాల్‌కు నీళ్లు వస్తయో రావో తెలియదు మరో పక్కపంటలపై తెగుళ్లబాధ ఇవన్నీ కలసి రైతాంగాన్ని నడ్డి విరుస్తున్నా తన కన్నీటి బాధను కనీసం బయటకు కనపడకుండా దేశానికి గుప్పెడు మెతుకు కోసం రైతన్న పడుతున్న కష్టం ఇంతా అంతా కాదనే చెప్పాలి. వ్యవసాయ పంటలకు సరియైన గిట్టుబాటు ధర రాకపోయినా రైతన్న తన రక్తాన్ని చెమటగా మార్చి ఇంతలా కష్టపడుతూ ఉంటే పట్టించుకోవలసిన ప్రభుత్వాలు రైతాంగం పడుతున్న బాధలు తెలిసి తెలియనట్టుగా వ్యవహరించడం దేనికి సంకేతం.

రైతాంగం మోటార్ విద్యుత్ సరఫరాను పగటిపూట అందించేలా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మండల ప్రాంత రైతాంగం ముక్తకంఠంతో తమ గూడును విన్నవించుకుంటున్నారు.

గృహాల క్రమబద్ధీకరణను పరిశీలిస్తున్నాం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఇంధిరాగాంధీ లేబర్ కాలనీ నివాసితుల గృహాలను క్రమబద్ధీకరించేందుకు చట్ట ప్రకారం సాధ్యాసాధ్యాలను పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అన్నారు. మధురానగర్‌లోని ఇంధిరాగాంధీ లేబర్ కాలనీలో నివాసం ఉంటున్న నివాసిత ప్రాంతాలను గురువారం కలెక్టర్ రెవెన్యూ, సర్వే అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మధురానగర్‌లోని ఇంధిరాగాంధీ లేబర్ కాలనీ న్యూ టౌన్‌షిప్-7లోని ఆరు ఎకరాల 92 సెంట్ల విస్తీరణంలో 201 మంది నివాసితులు నివాసం ఉంటూ తమ గృహాలను క్రమబద్ధీకరించాలని స్థానిక ఎమ్మెల్యే ఎం.విష్ణు వర్ధన్ దృష్టికి తీసుకువచ్చి పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై రెవెన్యూ, సర్వే అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

వైసీపీ ఓటమే ప్రధమ ధ్యేయం

- వట్టికొండ చంద్రమోహన్

విశాలాంధ్ర-వీరులపాడు: వైసీపీ ఓటమే ప్రధాన ధ్యేయంగా వచ్చే ఎన్నికల్లో పని చేస్తామని వీరులపాడు మండల పోరాట సమితి అధ్యక్షుడు సిపిఐ సీనియర్ నాయకుడు వట్టికొండ చంద్రమోహన్ అన్నారు. వీరులపాడు మండలంలోని వీరులపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన సిపిఐ గ్రామ కమిటీ సమావేశంలో మొండితోక బ్రదర్స్ తీరుపై ఆయన విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా వట్టికొండ మాట్లాడుతూ ఏదైనా గ్రామంలో బై ఎన్నికలువస్తే ఓట్లు కొనుగోలు చేయడానికి భారీగా డబ్బు ఖర్చు చేస్తారు కాని గ్రామాల అభివృద్ధి కి, రోడ్ల మరమ్మత్తులకు మాత్రం గాలికి వదిలేస్తారని అన్నారు. దీనికి ఉదాహరణగా పల్లంపల్లి-కొనతాలపల్లి రహదారి, వీరులపాడు-దొడ్డ దేవరపాడు గ్రామాల మధ్య రహదారి, చౌటపల్లి-జయంతి గ్రామాల మధ్య రహదారులు మరింత అధ్వాన్న స్థితిలో ఉండటమే నిదర్శనమని అన్నారు. గతంలో వైసీపీ గెలుపు కోసం గడపగడపకు తొక్కి రెండు చేతులు జోడించి ప్రాదేయపడ్డ వారందరికీ తిరిగి జ్ఞానోదయం అయ్యేలా వైసిపి యొక్క దిక్కుమాలిన పాలనను ప్రజలకు వివరిస్తామని వట్టికొండ చంద్రమోహన్ హెచ్చరించారు. కూడలి-దాములూరు వంతెన నిర్మించినప్పటికీ కనీసం ఈ ప్రభుత్వ హయాంలో వంతెనకు ఇరువైపులా కనెక్టింగ్ రహదారులు పూర్తి చేయకపోవడం, ప్రస్తుతం ఉన్న కాజ్ వే కూడా దామేజ్ అవ్వటం వైసిపి ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు ఎంపిటిసి మందూరి ప్రకాష్ రావు, రైతు సంఘం నాయ కులు రాధాకృష్ణ, వెంకట్రావు, సుభాని పాల్గొన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

విశాలాంధ్ర-మైలవరం : కరువు ,వలసల నుండి వ్యవసాయ కూలీలను, రైతులను, చేతివృత్తుల వారిని రక్షించుకోవటానికి గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను తక్షణమే అన్ని గ్రామాల్లో ప్రారంభించాలని, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు గురువారం మధ్యాహ్నం మైలవరం సచివాలయ అధికారికి మైలవరం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, గత బడ్జెట్లో తగ్గించిన నిధులను పెంచాలి అని, ఉపాధి హామీలు 200 రోజులు పని దినాల రోజువారి వేతనం 600 ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని తదితర సమస్యలతో వినతి పత్రాన్ని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిహెచ్. కోటేశ్వరరావు వ్యవసాయ కూలీలతో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బుడ్డి రమేష్ ,మైలవరం మండల సిపిఐ ఇంచార్జ్ కార్యదర్శి బుద్ధవరపు వెంకటరావు, వ్యవసాయ కార్మిక సంఘం కూలీలు కే.సీతయ్య, శివ, షేక్ జిలాని, శ్రీనివాసరావు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

డేవిడ్ రాజ్‌కు గాన సామ్రాట్ బిరుదు ప్రదానం

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్ : మధుర గాయకుడు, విశ్రాంత పోలీసు అధికారి, స్నేహ పాత్రుడు, పలు కళా సంస్థలతో సన్నిహిత సంబంధాలు కలిగి సేవలందిస్తున్న వ్యక్తి, అజాతశత్రువు కె.డేవిడ్ రాజుకు ఆహుతుల హర్షధ్వానాల మధ్య గాన సామ్రాట్ బిరుదుతో ఘన సత్కారం జరిగింది. ప్రణవి మ్యూజికల్ అకాడమీ, కవి సామ్రాట్ గుర్రం జాషువా కళాపీఠం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం హనుమంత రాయ గ్రంథాలయం హాలులో కళాభిమానులు, కళా పోషకులు, కళా సేవకులు, కళా సంస్థల ప్రతినిధులు ఆయనను పూలదండలతో ముంచెత్తి దుశ్శాలువాలతో సత్కరించి వారి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ముఖ్య, విశిష్ట, ఆత్మీయ అతిథులుగా తటవర్తి సూర్యనారాయణ, తోట లక్ష్మణ్ దంపతులు, డాక్టర్ సుశీల్ కుమార్, ప్రసూన రామన్, బివి వీరభద్రరావు, జ్ఞాన కిషోర్, యాకోబు, ఎస్‌డి అలీ, చింత కాయల చిట్టిబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొని గాన సామ్రాట్ బిరుదును అందుకోగలిగిన సముచితమైన వ్యక్తి, గాయకుడు, కళా సేవకుడు డేవిడ్ రాజు అని అంటూ అభినందనలు తెలుపుతూ ప్రసంగించారు.

పరవశింప చేసిన సినీ సంగీత విభావరి....

అదే వేదికపై జరిగిన సినీ సంగీత విభావరి విచ్చేసిన సంగీత శ్రోతలను పరవశింప చేస్తూ సాగింది. రత్నకుమారి, పావని, సిరిమోక్ష, జయప్రభు, అభిషేక్, శ్రీనివాస్, ప్రిన్స్, మారేపల్లి జోషి తదితరులు నాటి నేటి మేటి చిత్రాలలోని పలు పాటలను రస రమ్యంగా పాడి వినిపించారు. జిలాని ఖాన్, కారుమంచి రాజు, రమణబాబులు నిర్వహించారు.

లిక్కర్ మాఫియాపై సీబీఐ విచారణకు ఆదేశించాలి

జడ శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో లాండ్,సాండ్,మైన్, లిక్కర్ మాఫియాకు కేరాఫ్ వైసీపీ ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్న మద్యం, శాండ్ పాలసీలు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని తన ప్యాలెస్‌కు, అనుచరులకు కట్టబెడుతున్నారని దీనికి బిజెపి-వైసీపీ పార్టీ లోపాయకారీ ఒప్పందంగా ముందుకు సాగుతున్నాయి, బిజెపి తమకు ఎటువంటి సంబంధం లేదు అంటే సిబిఐ విచారణకు అదేశించాలని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం గాంధీ నగర్‌లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషన్ వద్ద 100 కంపెనీలు నమోదయ్యాయి 74 శాతం మద్యం సరఫరాను కేవలం 16 కంపెనీలే చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రతి షాపు లక్ష రూపాయిలు అదాయం వస్తుంటే అందులో ప్రభుత్వానికి 15 నుండి 25 శాతం మాత్రమే అదాయం వస్తుందని మిగిలిన సోమ్ము అంతా జగన్ ప్యాలెస్‌కు తరలిస్తున్నారని అరోపించారు. మద్యం మాఫియాపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి వ్యాఖ్యలు చేయటం శుభపరిణామం అన్నారు. జగన్ దేశంలో ఎక్కడా లేని మద్యం బ్రాండ్ లు ఏపీ లో దర్శనమిస్తున్నాయి. అందులో నాసిరకం మద్యం సరఫరా చేసి ఆడపడుచుల తాళిబొట్లు తెంపు తోందన్నారు. ఆదాయం కోసం మద్యం ప్రియుల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటోంది, దశల వారీగా సంపూర్ణ మద్యపాన నిషేధమన్న ముఖ్యమంత్రి జగన్ హామీ ఏమైంది అని ప్రశ్నించారు. దళిత జాతికి జరుగుతున్న అన్యాయంపై దళిత మంత్రులు దమ్ముంటే మాట్లాడగలరా మీరు చేపట్టిన సామాజిక సాధికారిత బస్సు యాత్రలో వైసీపీ ప్రభుత్వం చేసిన ఒక్క మంచి పని చెప్పి యాత్ర చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరసా సురేష్,జాన్‌పాల్,వై.కొండలరావు పాల్గొన్నారు.

తిరవూరు నియోజకవర్గంలో అన్ని కరువు మండలాలుగా ప్రకటించాలి

విశాలాంధ్ర-విజయవాడ: తిరవూరు నియోజకవర్గంలో అన్ని కరువు మండలాలుగా ప్రకటించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తూము కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరువూరు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో తిరువూరు మండలంలోని ఎర్రమడు సచివాలయం వద్ద ధర్నా చేసి సచివాలయం కార్యదర్శికి వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. తూము కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రాయలసీమతో పాటు ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత దారుణంగా కరువు చాయలు ఏర్పడ్డాయని అన్నారు. డౌన్ టు ఎర్త్ సంస్థ విశ్లేషణ ప్రకారం ఆంధ్రప్రదేశ్లో కోస్తా తీరం వెంబటి ఉన్న జిల్లాల్లో కూడా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని విశ్లేషించిందని చెప్పారు. కరువు నుండి పేదలను వ్యవసాయ కూలీలను రైతులను విముక్తి చేసి వలసలు అవ్వడానికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. వ్యవసాయ పనులు లేక గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవు తున్నాయని, తిరువూరు నియోజకవర్గాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం తిరువూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.కె నాగుల్ మీరా మాట్లాడుతూ కరువు పరిస్థితుల నుండి వ్యవసాయ కూలీలు పేదలు, రైతులు కుటుంబాలు ఆదుకోవడానికి తక్షణమే కరువు పరిస్థితులు అంచనా వేసి కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు పేద కుటుంబాలకు నెలకు పదివేల రూపాయలు కరువు పెన్షన్‌తో పాటు నెలకు 35 కేజీల బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని చెప్పారు. పేద విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని పేదల ఇళ్లకు వస్తున్న కరెంటు బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తిరువూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నృసింహాద్రి వనమాలి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పగిడిమల్లి రవి, ఎం పుల్లయ్య, ఉపాధి కూలీలు కొడాలి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి శ్రీనివాసులు వేల్పుల దానయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కామన్ సైట్‌పై వైసీపీ కన్ను

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రభుత్వ భూములు, కామన్ సైట్‌లు కబ్జా చేస్తున్నారని, దానిలో భాగంగా ఎన్టీఆర్ కాలనీలోని కామన్ సైట్‌పై వేకాపా నాయకులు కన్నుపడిందని తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు అన్నారు. 4వ డివిజన్ ఎన్టీఆర్ కాలనీలోని కామన్ సైట్‌ను బదలాయింపు పేరుతో కబ్జా చేసేందుకు కౌన్సిల్ ఏజెండాలో వైకాపా నాయకులు పెట్టిన స్థలాన్ని ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భూమార్పిడి ముసుగులో రూ.8కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు స్కూల్‌కు బదలాయించి తద్వారా కోట్లు రూపాయిలు సంపాదించేందుకు బేర, సారాలు నడుపుతున్నారన్నారు. రూ.8 కోట్లు విలువైన భూమిని నగర శివారులో ఉన్న రూ.2కోట్లు విలువైన భూమిని నగర పాలక సంస్థకు బదలాయింపు వెనుక పెద్ద కుంభకోణం దాగి ఉందన్నారు. స్థానికులు పార్కుగా ఉపయోగించుకుంటున్న ఈ స్థలాన్ని పాయకాపురంలో ఇస్తే ఉపయోగమేంటని ప్రశ్నించారు. ఈ స్థలం అన్యాక్రాంతం అవుతుందని గతంలో కాలనీ కమిటీ భూమిచుట్టూ ప్రహరీ గోడ నిర్మించటంతో పాటు షటిల్ కోర్టు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎన్టీఆర్ కాలనీ వాసులు, యువకులు, వృద్ధులు ఆటలాడుకోవటం, వ్యాయామాలు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవటంతో పాటు మహిళలు చేత దీరేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. దీంతో కాలనీ వాసులు హైకోర్టులో స్టే ఇచ్చినట్లు సమాచారం ఉందని తెలిపారు. ఈ డివిజన్‌లో టీడీపీ కార్పొరేటర్ ఉన్నప్పటికీ వేరే డివిజన్ కార్పొరేటర్ కౌన్సిల్ ఏజెండాలతో పెట్టారంటే దీని వెనుక ఎంత దోపిడీ దాగి ఉందో అర్ధం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జే.సాంబ శివరావు, కాలనీ పెద్దలు హరికృష్ణ, రవీంద్ర, చంద్రశేఖర్, రాజా, రమేష్, రమణ పాల్గొన్నారు.

గిరిజన మహిళలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

దళిత న్యాయవాదుల డిమాండ్

విశాలాంధ్ర, కూచిపూడి : గిరిజన మహిళలపై దాడి చేసిన సంఘటనలో మోపిదేవి ఎస్ఐతో సహా ముద్దాయిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత న్యాయవాదుల సంఘం గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. దళిత న్యాయవాదులైన కొల్లూరు రామాంజనేయులు, అరే దైవకృప, పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన మోపిదేవి మండలం కె కొత్త పాలెం గ్రామానికి చెందిన ముగ్గురు గిరిజన మహిళలపై అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నేతతో సహా మరికొందరు దాడిచేసిన ఘటనలో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన మోపిదేవి ఎస్ఐతో పాటు దాడికి పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని బాధిత గిరిజన మహిళలకు ప్రభుత్వం న్యాయం చేయాలని పలువురు దళిత న్యాయవాదులు డిమాండ్ చేశారు. బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయాల్సిన మోపిదేవి మహిళా ఎస్ఐ అధికారపక్షం ప్రలోభాలకు తలొగ్గి తీవ్ర గాయాలతో ఆశ్రయం కోరి వచ్చిన బాధిత గిరిజన మహిళలను చిత్రహింసలకు గురి చేయడం ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘనమేనన్నారు. పోలీసుల నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు.

మహారాజశ్రీ విజయవాడ 12వ అదనపు జిల్లా కోర్టులో

ఒ.ఎస్.నెం.38/2021

Between
1) Dhulipalla Arka Somayaji
2) Hari Lakshmi Sujatha - **Plaintiffs**
And
Nallagonda Subba Rao and Others - **Defendants**

To
M/s. J.P. Properties, Rep by its Partners Office at D.No : 8-3-833/167, office 103, 1st Floor, Phase-II, Kamala puri colony, Sai Nagar, Hyderabad - 500073, Telangana State. - 3వ ప్రతివాది

పై నంబరు దావావాదులు ప్రతివాదులపై డాక్యుమెంట్ నెం. 10302/2019, ఎస్.ఆర్.ఒ. విజయవాడ డాక్యుమెంట్ దాఖలా షెడ్యూలు ఆస్తికి వాదులను హక్కుదారులుగా Declare చేయమని మరియు ఇతర పరిహారములు కోరుచూ పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకొనే నిమిత్తం ది. 20-11-2023వ తేదీ ఉదయం గం॥ 10.30లకు పై కోర్టువారి ఎదుట స్వయముగాగాని లేక న్యాయవాది గారి ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డాక్టరు ధారా సత్యనారాయణ
వాదుల తరపు న్యాయవాది,
గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ-520002. సెల్ : 9440320435
విజయవాడ, ది: 20-10-2023

మహారాజశ్రీ విజయవాడ 12వ అదనపు జిల్లా కోర్టులో

ఒ.ఎస్.నెం.38/2021, ఇన్ ఐ.ఎ.నెం.159/2021

Between
1) Dhulipalla Arka Somayaji
2) Hari Lakshmi Sujatha - **Petitioners/Plaintiffs**
And
Nallagonda Subba Rao and Others - **Respondents/Defendants**

To
M/s. J.P. Properties, Rep by its Partners Office at D.No : 8-3-833/167, 103, 1st Floor, Phase-II, Kamala puri colony, Sai Nagar, Hyderabad - 500073, Telangana State. - **Respondent No.3**

పై నంబరు పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిలోనికి రెస్పాండెంట్స్/ప్రతివాదులు మరియు Agents, Associates మరియు ఇతరులను లోపలకు రాకుండా Ad- interiam injunction కొరకు పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకొనే నిమిత్తం ది. 20-11-2023వ తేదీ ఉదయం గం॥ 10.30లకు పై కోర్టువారి ఎదుట స్వయముగాగాని లేక న్యాయవాది గారి ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డాక్టరు ధారా సత్యనారాయణ
పిటీషనరు తరపు న్యాయవాది,
గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ-520002. సెల్ : 9440320435
విజయవాడ, ది: 20-10-2023

మహారాజశ్రీ విజయవాడ 12వ అదనపు జిల్లా కోర్టులో

ఒ.ఎస్.నెం.38/2021, ఇన్ ఐ.ఎ.నెం.158/2021

Between
1) Dhulipalla Arka Somayaji
2) Hari Lakshmi Sujatha - **Petitioners/Plaintiffs**
And
Nallagonda Subba Rao and Others - **Respondents/Defendants**

To
M/s. J.P. Properties, Rep by its Partners Office at D.No : 8-3-833/167, 103, 1st Floor, Phase-II, Kamala puri colony, Sai Nagar, Hyderabad - 500073, Telangana State. - **Respondent No.3**

పై నంబరు పిటీషన్‌లో పిటీషనర్లు/వాదులు పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఇతరులకు విక్రయించకుండా మరియు తనఖాలు చేయకుండా మరియు ఇతర పరిహారములు కోరుచూ Ad-interiam injunctionపై నంబరు కొరకు పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకొనే నిమిత్తం ది. 20-11-2023వ తేదీ ఉదయం గం॥ 10.30లకు మీరు స్వయముగాగాని లేక న్యాయవాది గారి ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డాక్టరు ధారా సత్యనారాయణ
పిటీషనరు తరపు న్యాయవాది,
గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ-520002. సెల్ : 9440320435
విజయవాడ, ది : 20-10-2023

కొండంత కష్టం

చిన్నారి జీవితాన్ని ఆదుకోండి కలెక్టర్ సారూ

విశాలాంధ్ర - నాగాయ లంక : నాగాయలంక మండలం గణపేశ్వరం (పర్రచివర పంచాయతీకి) చెందిన చిన్నారి తండు హేమలత తన తల్లిదండ్రులు విడిపోవడంతో ముగ్గురు పిల్లలు తాత నానమ్మల సంరక్షణలో ఉంటున్నారు వారిలో రెండవ పాప హేమలతకు పాపం ఉన్న కుటుంబ కష్టాలు చాలవన్నట్లుగా ఈ చిన్నారికి కొండంత కష్టం శాపం లా వెంటాడుతూన్నట్లుగా గుండె సంబంధిత వ్యాధి రూపంలో వెంటాడుతున్నది. అనారోగ్యంతో ఉన్న చిన్నారిని ఆ వృద్ధ దంపతులు ఆసుపత్రులకు తిప్పినా కొండంత కష్టం కరిగేలా లేదు జగనన్న చెప్పాడు కదా ఆరోగ్యశ్రీ ఉంది వెయ్యి రూపాయలు దాటితే కార్పొరేట్ వైద్యం అందుతుందని అని ఆశతో అటుగా ఆ వృద్ధ దంపతులు చిన్నారి రక్షణ కోసం అడుగులు వేశారు కానీ వాలంటరీ సచివాలయ వ్యవస్థ చేసే చిన్న తప్పులు నిర్లక్ష్యం వల్ల ఆరోగ్య శ్రీ అనుమతు లు పొందిన పెద్దాసుపత్రిలో సైతం అనుమతులు నిరాకరించబడ్డాయి, ఆ సాంకేతిక తప్పులను సరి చేయమంటూ పాప తాత మామ్మలు గ్రామ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు మూడు నెలలుగా పలుమార్లు అర్జీలు పెట్టుకుని ఫలితం కోసం ఎదురు చూశారు కానీ ఉపయోగం లేదు, నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్షాలో అడిగారు అక్కడ ఫలితం లేదు దిక్కు తోచక గత కొద్ది రోజులుగా నానమ్మ అనారోగ్యంతో అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండగా చిన్నారి కూడ ఇక్కడే తాత్కాలిక వైద్యం పొందుతూ సహాయం చేసే వారి కోసం బిక్కు బిక్కు మంటూ ఎదురు చూస్తున్నారు.కన్న తల్లి దూరంగా ఉండి సహకరించదు, తండ్రి ఊర్లోనే ఉన్నా పట్టించుకోడు అందరూ ఉన్న అనాదల్లా ఆచిన్నారులు దినస్థితి ని ఎదుర్కొంటున్నారు. సామాజిక నేతలు వివిధ పార్టీ ల ప్రముఖులు దాతలు వైద్యులు ఈ చిన్నారి అనారోగ్య సమస్య పట్ల స్పందించి సామాజిక బాధ్యత ను చాటుకోవాల్సి ఉంది.

రైతులు పంటల నమోదును తనిఖీ చేసుకోవాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: ఖరీఫ్ 2023 ఈ-క్రాప్ ముసాయిదా జాబితాలను సామాజిక తనిఖీ మరియు జాబితాలోని వివరాలలో మార్పుల కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది మరియు జాబితాలను సామాజిక తనిఖీ నిమిత్తం రైతు భరోసా కేంద్రాలలో మరియు గ్రామ సచివాలయాలలో ప్రదర్శించడం జరుగుతుంది. కావున,రైతులు ఈ జాబితాలను పరిశీలించి తమ పంటల వివరాలలో ఏమైనా మార్పులు ఉంటే రైతు భరోసా కేంద్రాల అధికారులను సంప్రదించాలి. కాబట్టి,ప్రతి రైతు తమ యొక్క పంట వివరాలు అయిన సాగుచేసిన పంట రకము,నీటి సదుపాయం,విస్తీర్ణం తదితర వివరాలను జాబితాలో సరిచూసు కోవాలి ఇందులో ఏమైనా పొరపాట్లు ఉంటే అర్జీ రూపంలో సంబంధిత రైతు భరోసా కేంద్రంలో పెట్టుకోవాలి.ఈ అవకాశం ఈ నెల 29 వరకు మాత్రమే ఉంది మరియు పొరపాట్లు సరి చేసుకోవడానికి ఇదే ఆఖరి అవకాశం.కాబట్టి, ప్రతి రైతు జాబితాలో తమ పంట వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలిసిందిగా మరియు పొరపాట్లను సరిచేసుకోవడానికి ఇచ్చిన అవకాశాన్ని మరియు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలిసిందిగా మండల వ్యవసాయ అధికారి బి.జోగేంద్ర ప్రసాద్ రైతులను కోరారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల విశ్రాంత ఉద్యోగులు గురువారం సత్యనారాయణ పురంలోని అమ్మా-నాన్న వృద్ధాశ్రమమం లో గల 40 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేశారు. మండలంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం, కంచికచర్ల యూనిట్ వారు తమ వంతు సహాయంగా అరటి పండ్లు, స్వీట్లు,భోజనం ఏర్పాటు చేసినారని సంఘ అధ్యక్షుడు సానెరామోహనరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా ఫైర్ అధికారి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర అవనిగడ్డ : స్టేషన్ ఫైర్ అధికారి పి.ఎస్.వి.వి. ప్రసాద్ జన్మదిన వేడుకలను అంబరాన్ని అంటేలా నిర్వహించారు. స్టేషన్ ఫైర్ అధికారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఫైర్ స్టేషన్ ఆవరణలో సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్‌ను ఫైర్ అధికారి కట్ చేసి మిఠాయిలు పంచగా సిబ్బందితో పాటు స్నేహితులు, బంధుమిత్రులు, పి.ఎస్.వి.వి ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిరుపేదలకు, వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు పి.ఎస్.వి.వి. ప్రసాద్ భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

జగనన్న హౌసింగ్ లేఔట్‌లో విద్యుత్ అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీపీ

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం లో సుబ్బయ్యగుడెం ,కొల్లికోళ్ళ మరియు వెంకటాపురం , శనగపాడు పలు గ్రామాలల్లో హౌసింగ్ లేఅవుట్ నందు 24 గంటల కరెంట్ పనులను పరిశీలిస్తున్న మండల అధ్యక్షులు మార్కపూడి గాంధీ. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

వైసీపీ సామాజిక న్యాయం నేతిబీరకాయలో నెయ్యి చందంగా ఉంది

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : వైసిపి సామాజిక న్యాయం నేతిబీరకాయలో నెయ్యి చందంగా ఉందని బీసీ నేత,పీసీసీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ ఎద్దేవ చేశారు. గురువారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి చేస్తున్న సామాజిక న్యాయ బస్సు యాత్ర కాదు అన్యాయ యాత్రగా అభివర్ణించారు.బిసిల బ్యాక్‌బోన్ అంటూనే వారి ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా జగన్ వ్యవహరిస్తున్నారన్నారు.139 బీసీ కులాలు ఉన్నా వారికి ఇంత వరకూ బీసీ భవన్ కూడా లేదన్నారు.ఆంధ్రలో బీసీలు లూప్ లైన్‌లో ఉన్నారన్నారు.ప్రధాన పదవులన్నీ అగ్రకులాల చేతిలోనే ఉన్నాయి.ఉత్సవ విగ్రహాలు లాంటి పదవులు వల్ల ప్రయోజనం లేదన్నారు.బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ స్టడీ సర్కిల్ ని పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. జూన్ 2 తోవిభజన చట్టం గడువు ముగిసి పోతోంది. దాన్ని పొడిగించాలని డిమాండ్ చేసే ఆలోచనలో కూడా ఈ పార్టీలకు లేదన్నారు.ఈ నెల 29న గుంటూరుల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగబోతోంది. అక్కడ వచ్చే రోడ్డు మ్యాప్ ఆధారంగా ముందుకు వెళతాం అన్నారు.నగరంలో అంబేద్కర్ విగ్రహం తరహాలోనే మహాత్మా ఫూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నారు బిసీ నాయకులు అల్లం రాజేష్,మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రేపు ఆలయ మూసివేత

విశాలాంధ్ర గంపలగూడెం: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో చంద్రగ్రహణం సందర్భంగా శనివారం నాడు సాయంత్రం6 గంటలకు ఆలయం మూసి వేయబడుతుందని అనంతరం దేవాలయాన్ని శుద్ధి, సంప్రోక్షణం గావించి ఆదివారం ఉదయం 10 గంటలకు ఆలయం తెరువ బ డుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

దివిసీమ రైతాంగానికి జల వనరుల శాఖ సూచన

విశాలాంధ్ర అవనిగడ్డ : తీవ్ర వర్షాభావ పరిస్థితులు మరియు కృష్ణానది పరివాహక ప్రాంతానికి ఎగువన శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులలో నీటి నిల్వలు లేనందున గురువారంపలు సూచనలు చేశారు. ప్రకాశం బ్యారేజీ నుండి కె.యి.బి (కరువు) కాలువకు పూర్తి స్థాయిలో నీటి విడుదల 1950 క్యూసెక్కు విడుదల కావాల్సిఉండగా కేవలం 1100 క్యూసెక్కు మాత్రమే విడుదల అవుతున్న తరుణంలో నాగాయలంక, కోడూరు సెక్షన్ల పరిధిలో 70 వేల ఎకరాల ఆయకట్టుకు నీటి ఎద్దడి నివారణపై అధికారుల ఆదేశాల ప్రకారం మన రైతులందరి సహకారంతో వంతుల వారి విధానం అవనిగడ్డ ప్రధాన రెగ్యులేటర్ నుండి నాగాయలంక సెక్షన్‌కు మూడున్నర రోజులు, కోడూరు సెక్షన్‌కు మూడున్నర రోజులు ఆగష్టు 17వ తేది నుండి గురువారం వరకు అమలు పరచడం జరిగిందన్నారు. అవనిగడ్డ ప్రధాన రెగ్యులేటర్ నుండి నాగాయలంక సెక్షన్‌కు నాలుగున్నర రోజులు, కోడూరు సెక్షన్‌కు నాలుగున్న రోజులు నీరు అందించేందుకు నిర్ణయించడం జరిగిందని ఒక రోజు అదనంగా నీరు విడుదల చేయడం వలన చివరి ప్రాంతం ఆయకట్టు భూములకు కూడా నీరు అందించేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. దివిసీమ ప్రాంత రైతులు ఈ మార్పును అంగీకరించి నీటిని సక్రమంగా వినియోగించుకుంటూ రైతులందరూ సహాయ సహకారాలు అందించి అందుబాటులో ఉన్న నీటిని వృధా చేయకుండా నిలువ నీటిని సాగు చేసుకోవాలని కోరారు.

యూరాలజీ వార్డు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ గురువారం యూరాలజీ వార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ వార్డులో ఉండాల్సిన రూ.2కోట్ల విలువ గల లితో ట్రేప్సీ పరికరం లేకపోవడాన్ని ఆయన గుర్తించారు. ఆ పరికరం ఎక్కడుంది అని వాకబు చేస్తే ఆప్తమాలజీ వార్డులో ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆయన అసహనాన్ని వ్యక్తంచేశారు. త్వరితగతిన ఆ పరికరాన్ని యూరాలజీ వార్డుకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వార్డులోని ఎస్‌ఓటీని ఆయన పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న ల్యాప్రోస్కోపిక్ మిషన్‌కు మానిటర్‌ను తక్షణమే అమర్చాలని, రూ.10 లక్షల విలువ గల వేజల్ సీలర్ అనే దయాదర్మీ పరికరాన్ని మరమ్మతులు చేసి గైనకాలజీ విభాగానికి పంపించాలని ఆయన ఆదేశించారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ యూరాలజీ వార్డులో ఖాళీగా ఉన్న స్టోర్ రూమ్‌లో ఈ పరికరాన్ని ఏర్పాటు చేసి రోగులకు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. స్టోర్ రూమ్‌లో ఉన్న సామాగ్రిని లంబార్ రూమ్‌లోకి మార్చాలని సీఎస్ ఆర్‌ఎంఓకు ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ఎస్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్, ఆర్ఎంఓ డాక్టర్ సతీష్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సమీనా బేగం తదితరులు ఉన్నారు.

కంద రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : కంద పంట వేసిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. గురువారం ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన కంద పొలాలను పరిశీలించారు. పలువురు రైతులు కంద పంటకు పండు తెగులు రావడం వలన నష్టపోయామని రైతు సంఘం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. శివశంకరరావు మాట్లాడుతూ వాణిజ్య పంటలలో కంద పంటకు పెట్టుబడి భారీగా అవుతుందని అన్నారు. ఒక్కో ఎకరానికి గతంలో 100 పుట్లు వరకు దిగుబడి సాధించేదని, ప్రస్తుతం పండు తెగులు రావడం వలన 30 పుట్లు కంటే దిగుబడి రావటం లేదని అన్నారు. కంద విత్తనం ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి, పొలంలో నాటి, పెట్టుబడులు పెట్టి, రైతు చేతికి పంట వచ్చేనాటికి మొత్తం పెట్టుబడి ఖర్చు మూడు లక్షల వరకు అవుతుందని అన్నారు. నష్టపోయిన కంద పంట రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొంతి రెడ్డి వెంకటరెడ్డి, అమ్మిశెట్టి రంగారావు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సైదారెడ్డి సేవలు మరువలేనివి: పురందేశ్వరి

విశాలాంధ్ర-గుంటూరు : తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఊపిరి ఉన్నంతవరకు నిలబడిన అసమాన్యమైన వ్యక్తి సైదారెడ్డి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఏబీవీపీ పూర్వ విదర్భ(మహా రాష్ట్ర) ప్రాంత సంఘటనా కార్యదర్శి, ఏపీ బీజేపీ బిల్డింగ్ కమిటీ ఛైర్మన్ కాయితీ సైదారెడ్డి సంస్మరణ కార్యక్రమం గుంటూరు కృష్ణనగర్ మెయిన్‌రోడ్డులోని గోల్డెన్ హోమ్స్‌లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన పురందేశ్వరి సైదారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసిన నేత సైదారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. చివరివరకు ఆయన పార్టీకి సేవలు అందించారని, నిబద్ధతతో పనిచేసిన నాయకుడిని పార్టీ కోల్పోయిందని అన్నారు. ఆయన పార్టీ కోసం చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి, జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్, దయాకర్ రెడ్డి, షేక్ బాజీ, ఉప్పలపాటి శ్రీనివాసరాజు, ఈదర శ్రీనివాసరెడ్డి, స్వరూపరాణి, పాలపాటి రవికుమార్, భీమినేని చంద్రశేఖర్, కుమార్ గౌడ్, తిరుపతిరావు, సుబ్బారావు, తోట రామకృష్ణ, టీవీ రావు, పద్మనాభం, వెలగలేటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న పైర్లకు నీరందించండి



విశాలాంధ్ర-పొన్నూరు : ఖరీఫ్ సీజన్ మధ్యలోనే వ్యవసాయానికి సాగు నీరు అందకపోవటం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి అన్నారు. గురువారం పొన్నూరు మండల పరిధిలోని శ్రీ రంగపురం ఛానల్ ఆయకట్టు వరి పంట పొలాలను పరిశీలించారు. నీరందక ఎండుతున్న వరి, జామ, బొప్పాయి పొలాలను సందర్శించి, రైతులతో మాట్లాడారు. తక్షణమే అధికారులు స్పందించి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు : పాఠశాల దశ నుంచే ప్రతి విద్యార్థి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కలిగి ఉండాలని 'డీడ్స్' సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ విజయవర్ధన్ మంచాల అన్నారు. గురువారం పొన్నూరులో సెయింట్ థామస్ కేరళ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. పేదరికాన్ని నిర్మూలించటం, లింగ సమానత్వం తదితర 17 అంశాలను వివరించి విద్యార్థులతో ముఖాముఖి చర్చించారు. రూబెన్ కృష్టాఫర్ మురారి, ప్రిన్సిపల్ రోజ్ థామస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసు విధులపై అవగాహన

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలం లో ఈ రోజు పోలీస్ అమరవీరుల దినోత్సవం లో భాగంగా ఓపెన్ హౌస్ నిమిత్తం స్కూల్ పిల్లలకు పోలీస్ స్టేషన్ లో వారికీ పోలీస్ విధులు మరియు వారికి స్టేషన్ లో ఉన్న సెట్ ఎలా పనిచేస్తుంది మరియు వెపన్స్ ఎలా వాడతారు పోలీస్ స్టేషన్లో ఎఫ్ ఐ ఆర్ రికార్డ్స్ ఎలా మెంటేన్ 112 మరియు దిశా యాప్ గురించి 100 కాల్ గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించి చెప్పారు. ఆడపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు దిశ యాప్ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సై పి సుబ్రహ్మణ్యం డ్రైవర్ సిహెచ్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీని కలిసిన జడ్పీ ఛైర్‌పర్సన్

విశాలాంధ్ర-గుంటూరు : పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజ శేఖర్‌ను ఆయన కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా గురువారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్‌కు రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న పనులను గురించి వారు చర్చించారు.

ఉద్యోగుల జీపీఎఫ్, జీఎల్ఐ డబ్బులు జమ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఉద్యోగుల దాచుకున్న జీపీఎఫ్ రుణాలు గత 6 నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడం దుర్మార్గమని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఈ విషయమై చాంద్‌బాషా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి లేఖ రాసి పంపారు. ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ సరెండర్ లీవులతో పాటు ఏపీ జీఎల్ఐ బిల్లులు కూడా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులు దాచుకున్న ఏపీ జీఎల్ఐ బాండ్లు మెచ్యూరిటీ అయినా కూడా నేటి వరకు ఉద్యోగులకు చెల్లించలేదని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ డబ్బులు, సరెండర్ లీవ్ బిల్లులు, జీఎల్ఐ మెచ్యూరిటీ డబ్బులు ఉద్యోగ ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ హక్కుల ప్రధాన అజెండాగా పని చేసే ఏకైక సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ హుస్సేన్‌ఖాన్, సంయుక్త కార్యదర్శి ఎల్.భరత్ కుమార్, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగర శాఖ పొన్నూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు హరిబాబు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫైబ్రోస్కాన్ ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : లివర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న 60 మంది పేషంట్లకు రూ.10వేలు విలువ చేసే ఫైబ్రోస్కాన్ ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ అండ్ దయాబెటాలజిస్ట్ డాక్టర్ నాగూర్ బాషా పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక గుంటూరు వారితోట 7వ లైను నందు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం జరిగింది. తొలుత పేషంట్ల ఆరోగ్యపరమైన పరిస్థితులను డాక్టర్ నాగూర్ బాషా అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ నాగూర్ బాషా మాట్లాడుతూ వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేషంట్లు ఉచితంగా నిర్వహించిన వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని కోరారు. కేర్‌వెల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్.గౌస్ బాషా మాట్లాడుతూ త్వరలో మరో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి సమాచారం కోసం 83417 13713, 98547 57999 నెంబర్లను సంప్రదించాలని గౌస్‌బాషా పేర్కొన్నారు.

అడ్డదారుల్లో గెలుద్దామని చూస్తే వైసీపీకి బుద్ధి చెప్తాం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు గుంటూరు పశ్చిమ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెల మూడి రవీంద్ర (నాని)అధ్యక్షతన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్, 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' అనే కార్యక్రమం గురించి...చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని ఈ సమావేశంలో పేర్కొన్నారు. రెండు రోజుల్లో ఓటర్ జాబితా విడుదల కాబోతుందని, ఆ ప్రకారం అక్రమ ఓట్లు నమోదైతే వెంటనే ఎన్నికల కమిషన్‌కు నివేదించడం జరుగుతుందని ఆయన అన్నారు. పర్చూరులో ఏమి జరిగిందో కింది స్థాయి అధికారులు గుర్తుంచుకుని న్యాయబద్ధంగా నడుచుకుంటే బాగుంటుందని హితవు పలికారు. టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించి అడ్డదారుల్లో గెలుద్దామని చూస్తే వైసీపీ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పరిశీలకులు కనకాచారి, కొమ్మినేని కోటేశ్వరావు, ఈరంటి వర ప్రసాద్, మానుకొండ శివ ప్రసాద్, చింతకాయల రామారావు, సుఖవాసి శ్రీనివాసరావు, కనపర్తి శ్రీనివాసరావు, తాళ్ల వెంకటేష్ యాదవ్, మన్నవ సుబ్బారావు, కసుకుర్తి హనుమంతరావు, లాల్ వజీర్, ఆడక శ్రీనివాస్, పేరయ్య, మహమ్మద్ రఫీ, రావిపాటి సాయి, పోపూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సెస్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో వచ్చే నెల 3 నుంచి సెస్(స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎంఈఓ-2 శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. 3, 6, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఎంఈఓ-1 రుద్రపాటి శోభాచంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యానాదులపై దాడిని ఖండించిన భగత్‌సింగ్, జూపూడి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ కొత్తపాలెం గ్రామానికి చెందిన యానాది మహిళలపై దాడి చేసి తీవ్రంగా హింసించిన కాపు కులస్తుడైన మత్తి రాజబాబు తను ఇంట్లో చెవ్వుపోగులు పోయాయని, మీరే తీశారని ఆ మహిళలను కొట్టడాన్ని బహుజన మహాసభ జాతీయ సెంటర్ కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్‌సింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావులు గురువారం ఓ ప్రకటనలో ఖండించారు. మోపిదేవి ఎస్ఐ వాస్తవ విషయాలు తెలుసుకోకుండా అధికార పార్టీ నాయకుడు చెప్పాడని ఆ ముగ్గురు మహిళలను ఎస్ఐ కొట్టడం దారుణమన్నారు. ఆ యానాది మహిళలకు న్యాయం జరిగే వరకు తాము వారికి మద్దతుగా ఉంటామన్నారు.

జగనాసురుడి పీడను ప్రజలే వదిలిస్తారు..

విశాలాంధ్ర-మంగళగిరి : నిత్యం పరదాలు, ఫెన్సింగ్‌లు పెట్టుకుని తిరిగడంతోనే జగన్ రెడ్డి మనస్తత్వం ఏంటో ప్రజలకు అర్థమైపోయిందని, ప్రజలు ఇవ్వబోయే తీర్పు ఎలా ఉంటుందో స్పష్టంగా తెలుసునని, అందుకే పరదాల చాటున తిరుగుతున్నాడని గుంటూరు పార్లమెంటరీ పద్మ శాలి సాధికార సమితి సభ్యుడు వంగర పెద్ద లక్ష్మయ్య అన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినంత మాత్రాన ఆయన్ని ప్రజల నుంచి దూరం చేయడం ఎవరి తరమూ కాదన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ, చంద్రబాబుతోనే మేమున్నామని చెబుతూ బాబుతో నేను' కార్యక్రమాన్ని మంగళగిరి పట్టణంలోని ఎనిమిదో వార్డ్, డాక్టర్ ఆంజనేయ కాలనీలో నిర్వహించారు. 2024లో అభివృద్ధికి అరాచకానికి మధ్య యుద్ధం జరగబోతోందని, ప్రజలంతా అభివృద్ధి బాంధవుడైన చంద్రబాబుతోనే ఉన్నారన్నారు. జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో సృష్టించిన విధ్వంసమే అతన్ని, అతని పాలనను అంతం చేయబోతున్నాయన్నారు. జగన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలను వచ్చే ఎన్నికల్లో కూల్చి చంద్రబాబుకు అసలుసిసలైన బహుమానం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవాడ దుర్గారావు, వాకా మాధవరావు, అలుగురి వీరాంజనేయులు, కేసన అరుణకుమారి, బందారు సీతారామయ్య, తాటి సాంబశివరావు, పంచల వెంకటేశ్వరరావు, వంగర శివ లీల, తాటి శైలజ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ, ఉద్యాన, ఎంపీవోలకు సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - వత్సవాయి: మండల కేంద్రమైన వత్సవాయి లోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో గల 19 రైతు భరోసా కేంద్రాలకు చెందిన గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు, ఎంపీఓలకు జగ్గయ్యపేట సహాయ వ్యవసాయ సంచాలకులు సి భవాని సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏవో ఏ మాట్లాడుతూ ఈ కర్షకి యాప్ ద్వారా నమోదు అయిన పంట ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కొరకు మండలంలోని అన్ని గ్రామాలలో రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు.. రైతు భరోసా కేంద్రాల వద్ద గ్రామసభ నిర్వహించి రైతుల పేర్లను చదివి వినిపించవలసిందిగా మరియు రైతుల వద్ద నుండి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి గ్రీవెన్స్ షెడ్యూల్ నందు నమోదు చేయవలసిందిగా ఆదేశించారు ప్రభుత్వం వారు సవరణకు అవకాశం ఇచ్చినప్పుడు అభ్యంతరాలను పరిశీలించి సరి చేయవలసిందిగా అన్ని కేంద్రాలలో రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలంటూ, 2023 ఖరీఫ్ నందు తమ పేర్లు మీద నమోదు చేయబడిన పంటల వివరాలు రైతు భరోసా కేంద్రాల వద్ద సరి చూసుకొని అభ్యంతరాలు ఉన్న ఎడల రైతు భరోసా కేంద్రాల్లో అర్జీ పెట్టుకొని సరిచేసుకోవాల్సిందిగా ఈనెల 30వ తేదీ చివరి నాటికి రైతు సోద రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వి రవికుమార్ 19 రైతు భరోసా కేంద్రాల గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు ఎంపీఈవోలు పాల్గొన్నారు

వేద పరీక్షలలో ఉత్తీర్ణులకు సర్టిఫికెట్లు ప్రదానం

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్ : కౌతా సూర్యనారాయణచే 131 సంవత్సరాల క్రితం వేద సంస్కృతి పరిరక్షణకు ఆవిర్భవించిన స్వధర్మ స్వారాజ్య సంఘ శతాబ్ది కాలానికి పైబడి నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్ర యాగోత్సవం, సంఘ వేద శాస్త్ర పరీక్షలు, పండిత సదస్సులు, వేద విద్వత్సభలు సత్యనారాయణపురం శ్రీ లలితామణి కళ్యాణమంటపం లో ఘనంగా ముగిశాయి. కౌతా సూర్యనారాయణ దౌహిత్రులైన బులుసు మణి కుటుంబ సభ్యులు ఈ ఉత్సవాలలో నిర్వహించిన క్రమాంత, ఘనాంత పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి ఉత్తీర్ణతాపత్రములను ప్రదానం చేశారు. అదే వేదికపై బులుసు లలితారత్నం పేరిట వారి కుటుంబ సభ్యులు నెలకొల్పిన, బులుసు మణి పేరిట వారి కుటుంబ సభ్యులు నెలకొల్పిన, బులుసు లలితారత్నం వారి తల్లిదండ్రులు కౌతా మోహన రామశాస్త్రి, త్రిపుర సుందరిల పేరిట నెలకొల్పిన, బులుసు మణి కుమార్తె లు చావలి భువనేశ్వరి, త్రిపుర సుందరీలు నెలకొల్పిన, బులుసు పాపయ్య పేరిట బులుసు మణి నెలకొల్పిన వేద పండిత సంభావన పురస్కారాలను గురునాథ ఘనపాటి, స్వాధ్యాయ రత్న హరి సీతారామమూర్తి, స్వాధ్యాయ రత్న దెందుకూరి నారాయణశర్మ, దెందుకూరి నరశింహం, గుంటూరు శ్రీరామచంద్ర సోమయాజి, హరి వీరభద్ర ఘనపాటి, విష్ణుభట్ల లక్ష్మీనారాయణలతో పాటు దాదాపు 30 మంది వేద పండితులకు నూతన వస్త్రములతో నగదు అందించి సత్కరించారు. ఈ సంవత్సరం వేద పరీక్షలు ఘనాంతము లో తొమ్మిది మంది, క్రమాంతములో 15 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. పరీక్షాధికారులుగా విష్ణుభట్ల సుబ్రహ్మణ్య సలక్షణ ఘనపాటి, దెందుకూరి రామచంద్రమూర్తి, విష్ణుభట్ల నాగ శంకర వెంకట లక్ష్మీనారాయణ, దెందుకూరి నారాయణశర్మ, హరి వీరభద్ర ఘనపాటి, చల్లపల్లి సుబ్రహ్మణ్య ఘనపాటి లు వ్యవహరించారు. వేద భాష్యం(విద్యారణ్యం) రెండు సంవత్సరములకు దెందుకూరి శ్రీరామశర్మ వ్యవహరించారు.

పాఠశాలకు రూ.50 వేల విలువ చేసి వస్తువులు బహూకరణ

విశాలాంధ్ర. గంపలగూడెం : మండలంలోని అనుములంక గ్రామానికి చెందిన కందికొండ. జమలారెడ్డి కుమారుడు కందికొండ .అప్పి రెడ్డి స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు 20వేల రూపాయల విలువ గల కలర్ ప్రింటర్, స్కానర్ ,పదివేల రూపాయలు విలువగల కుర్చీలు మరియు పాఠశాల ఆవరణము చదును చేయుటకు 20వేల రూపాయలు నగదు గురువారం నాడు అందజేశారు. వారిని పాఠశాల తరపున గ్రామస్తులు, ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది.

నిడుమోలు శివారు వీరాయిలంకలో 'బాబుతో నేను'

విశాలాంధ్ర, కూచిపూడి : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలపగా జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ అరాచకాలలో అగ్రస్థానంలో నిలిచిందని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. మొవ్వ మండలంలోని నిడుమోలు గ్రామ శివారు వీరాయిలంకలో బుధవారం రాత్రి నిర్వహించిన' బాబుతో నేను'కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరిస్తూ తమ పార్టీ మేనిఫెస్టోని పంపిణీ చేశారు.ఈ ముఖ్యమంత్రి నియంతపాలనకు అంతం పలికినప్పుడే ప్రజలు సుఖసంతోషాలతో మెలుగుతారని వివరించారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి సృష్టించిన విధ్వంసం, ప్రజలను అణిచివేసిన విధానాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకితులసీదాసు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు వీర్ల నరేష్, నిడుమోలు గ్రామ పార్టీ కార్యదర్శి గొంతుపులి రాము, ఎస్సీ సెల్ నాయకుడు మోటుపల్లి బసవయ్య, విశ్రాంత ఫైర్ ఆఫీసర్ జి వెంకటేశ్వరరావు,పార్టీ కార్యకర్తలు పామర్తి లోకేశ్వరరావు, తుమ్మల రాజా, ఈడే శ్రీనివాసరావు, భోగాది నాగేశ్వరరావు,ఈడే మధు, యార్లగడ్డ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

9711 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వమండలంలో ఈనెల 3 నుంచి 25వ తారీకు వరకు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 14 వైద్య శిబిరాలలో 9,711 మంది వివిధ రకాల రోగులువైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకొన్నారని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాల అధికారులు డాక్టర్ ఎం వేదరాజ్ (మొవ్వ), డాక్టర్ సిహెచ్ సోమరాజు (నిడుమోలు) గురువారం విలేకరులకు తెలిపారు. మొవ్వ పిహెచ్సి పరిధిలో 5, 792 మంది నిడుమోలు పీహెచ్సీ పరిధిలో 3,919 మంది పరీక్ష చేయించుకున్నారు. సచివాలయాల వారీగా అయ్యంకిలో 742, భట్ల పెనుమర్రులో 863, పెదసన గల్లులో 585, మొవ్వలో803,కోసూరులో 998, వేములమడలో 602, కూచిపూడి లో 391, పెదపూడిలో 808, అవురు పూడిలో 410, మంత్రి పాలెంలో 490, కాజ-1లో 702, పెద ముత్తేవిలో 804, కాజ-2 లో 811, చినముత్తేవిలో 702 మంది రోగులకు వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు.